| మత్తయి సువార్త 14వ అధ్యాయము | | Matthew Chapter 14 |
|---|---|---|
| ఆ సమయమందు, చతుర్థాధిపతియైన హేరోదు, యేసుని గూర్చిన సమాచారము విని – | 1 | At that time **Herod** the tetrarch heard of the fame of Jesus. Mark 6:14, Luke 9:7 |
| ఇతడు బాప్తిస్మమిచ్చు యోహాను. అతడు మృతులలోనుండి లేచియున్నాడు అందువలననే అద్భుతములు అతనియందు క్రియారూపకములగు చున్నవని తన సేవకులతో చెప్పెను. | 2 | And said unto his servants, This is **John** the Baptist; he is risen from the dead; and therefore mighty works do shew forth themselves in him. Matt 16:14, Mark 8:28, Luke 9:7, Luke 9:19 |
| ఏలయనగా నీవు నీ సహోదరుడైన ఫిలిప్పు భార్యయగు హేరోదియను ఉంచుకొనుట న్యాయము కాదని యోహాను చెప్పగా, | 3 | For **Herod** had laid hold on **John**, and bound him, and put him in prison for Herodias' sake, his brother Philip's wife. Luke 3:19,20 Matt 11:2 Mark 6:17 Luke 7:18-19 |
| హేరోదు ఆమె నిమిత్తము యోహానును పట్టుకొని బంధించి చెరసాలలో వేయించి యుండెను. | 4 | For John said unto him, It is not **lawful** for thee to have her. Lev 18:16, Lev 20:21 |
| అతడు యోహానును చంపగోరెను గాని జనసమూహములు ఇతనిని ప్రవక్తయని ఎంచినందున వారికి భయపడెను. | 5 | And when he would have put him to death, he feared themultitude,becausetheycounted him as a **prophet**. Matt 21:26, Luke 20:6 |
| అయితే హేరోదు జన్మదినోత్సవము వచ్చినప్పుడు హేరోదియ కుమార్తె వారి మధ్య నాట్యమాడి, హేరోదును సంతోషపరచెను. | 6 | But when Herod's **birthday** was kept, the daughter of Herodias danced before them, and pleased Herod. Gen 40:20 |
| గనుక ఆమె ఏమి అడిగినను ఇచ్చెదనని అతడు ప్రమాణపూర్వకముగా వాగ్దానము చేసెను. | 7 | Whereupon he promised with an oath to give her whatsoever she would ask. |
| అప్పుడామె తన తల్లి చేత ప్రేరేపించబడినదై, బాప్తిస్మమిచ్చు యోహాను తలను ఇక్కడ పళ్ళెములో పెట్టి నాకిప్పించుమని అడిగెను. | 8 | And she, being before instructed of her mother, said, Give me here John Baptist's head in a charger. |
| రాజు దుఃఖపడినను, తాను చేసిన ప్రమాణము నిమిత్తమును, తనతో కూడా భోజనమునకు కూర్చున్న వారి నిమిత్తమును, ఇయ్య నాజ్ఞాపించి | 9 | And the king was sorry: nevertheless for the **oath's** sake, and them which sat with him at meat, he commanded it to be given her. Eccles 5:2, Zech 8:17 |
| బంట్రౌతును పంపి చెరసాలలో యోహాను తల కొట్టించెను. | 10 | And he sent, and beheaded John in the prison. |
| వాడతని తల పళ్ళెములో పెట్టితెచ్చి ఆ చిన్నదానికియ్యగా, ఆమె దానిని తన తల్లి యొద్దకు తీసికొని వచ్చెను. | 11 | And his head was brought in a charger, and given to the damsel: and she brought it to her mother. |
| అంతట యోహాను శిష్యులు వచ్చి శవమును ఎత్తికొని పోయి పాతిపెట్టి యేసు నొద్దకు వచ్చి తెలియజేసిరి. | 12 | And his disciples came, and took up the body, and buried it, and went and told Jesus. |
| యేసు ఆ సంగతి విని, దోనె ఎక్కిఅక్కడనుండిఅరణ్య ప్రదేశమునకు ఏకాంతముగా వెళ్ళెను. జనసమూహములు ఆ సంగతి విని, పట్టణములనుండి, కాలి నడకను ఆయన వెంట వెళ్ళిరి. | 13 | When Jesus heard of it, he **departed** thence by ship into a desert place apart: and when the people had heard thereof, they followed him on foot out of the cities. Matt 10:23,12:15, Mark3:7, 6:32, Luke 9:10, John 6:1 |
| ఆయన వచ్చి ఆ గొప్ప సమూహమును చూచి వారి మీద కనికరపడి, వారిలో రోగులుగా ఉన్నవారిని స్వస్థపరచెను. | 14 | And Jesus went forth, and saw a great multitude,and was movedwith **compassion** toward them,and he healed their sick Psa 86:15, 111:4, 145:8, Matt 9:36, Mark 1:41, Heb 2:17, 4:15, 5:2 |
| సాయంకాలమైనప్పుడు శిష్యులాయన యొద్దకు వచ్చి – ఇది అరణ్యప్రదేశము, ఇప్పటికే ప్రొద్దు పోయెను. ఈ జనులు గ్రామములలోనికి వెళ్ళి భోజన పదార్థములు కొనుక్కొనుటకు వారిని పంపివేయుమని చెప్పిరి. | 15 | And when it was evening, his disciples came to him, saying, This is a desert place, and the time is now past; send the multitude away, that they may go into the villages, and buy themselves **victuals**. |
| యేసు – "వారు వెళ్ళనక్కరలేదు. మీరే వారికి భోజనము పెట్టుడి" అని వారితో చెప్పగా, వారు | 16 | But Jesus said unto them, ***They need not depart; give ye them to eat.*** **2nd Kings 4:42,43** |
| "ఇక్కడ మనయొద్ద అయిదు రొట్టెలును రెండు చేపలును తప్ప మరేమియును లేవు" అని ఆయనతో చెప్పిరి. | 17 | And they say unto him, We have here but **five** loaves, and two fishes. Matt 16:9, John 6:9 |
| అందుకాయన – "వాటిని నా యొద్దకు తెండి" అని చెప్పి | 18 | He said, ***Bring them hither to me.*** |
| "పచ్చిక మీద కూర్చుండుడి" అని జనుల కాజ్ఞాపించి ఆ అయిదు రొట్టెలను రెండు చేపలను పట్టుకొని ఆకాశము వైపు కన్నులెత్తి, ఆశీర్వదించి ఆ రొట్టెలను విరిచి శిష్యులకిచ్చెను. శిష్యులు జనులకు వడ్డించిరి. | 19 | And he commanded the multitude to sit down on the grass, and took the five loaves, and the two fishes, and looking up to heaven, he **blessed**, and brake, and gave the loaves to his disciples, and the disciples to the multitude. Deut 8:10, 1st Samuel 9:13, Matt 15:36, Luke 22:19 |
| వారందరు తిని తృప్తిపొందిన తరువాత మిగిలిన ముక్కలు పన్నెండు గంపల నిండ ఎత్తిరి. | 20 | And they did all eat, and were filled: and they took up of the fragments that remained twelve baskets full. |

| | | |
|---|---|---|
| స్త్రీలును పిల్లలును గాక తినినవారు ఇంచుమించు అయిదువేల మంది పురుషులు. | **21** | And they that had eaten were about five thousand men, beside women and children. |
| వెంటనే ఆ జనసమూహములను తాను పంపివేయు నంతలో తన శిష్యులు దోనె ఎక్కి తన కంటె ముందుగా అద్దరికి వెళ్ళవలెనని ఆయన వారిని బలవంతము చేసెను. | **22** | And straightway Jesus constrained his disciples to get into a ship, and to go before him unto the other side, while he sent the multitudes away. |
| ఆయన ఆ జనసమూహములను పంపివేసి ప్రార్థన చేయుటకు ఏకాంతముగా కొండ ఎక్కి పోయి, సాయంకాలమైనప్పుడు ఒంటరిగా నుండెను. | **23** | And when he had sent the multitudes away, he **went** up into a mountain apart to pray: and when the evening was come, he was there alone. Mark 6:46, John 6:15 |
| అప్పటికి ఆ దోనె ఒడ్డుకు దూరముగా నుండగా గాలి ఎదురైనందున అలలవలన కొట్టబడుచుండెను. | **24** | But the ship was now in the midst of the sea, tossed with waves: for the wind was contrary. |
| రాత్రి నాలుగవ జామున ఆయన సముద్రము మీద నడచుచు వారియొద్దకు వచ్చెను. | **25** | And in the fourth watch of the night Jesus went unto them, walking on the sea. |
| ఆయన సముద్రము మీద నడచుట శిష్యులు చూచి తొందరపడి, భూతమని చెప్పుకొని భయము చేత కేకలు వేసిరి. | **26** | And when the disciples saw him **walking** on the sea, they were troubled, saying, It is a spirit; and they cried out for fear. Job 9:8, Isa 43:16 |
| వెంటనే యేసు –"ధైర్యము తెచ్చుకొనుడి  నేనే భయపడకుడి" అని వారితో చెప్పగా | **27** | But straightway Jesus spake unto them, saying, ***Be of good cheer; it is I; be not afraid.*** |
| పేతురు – "ప్రభువా, నీవే అయితే నీళ్ళ మీద నడచి నీ యొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్ము" అని ఆయనను | **28** | And Peter answered him and said, Lord, if it be thou, bid me come unto thee on the water. |
| అడిగెను. ఆయన "రమ్ము" అనగానే పేతురు దోనె దిగి యేసునొద్దకు వెళ్ళుటకు నీళ్ళమీద నడచెను, | **29** | And he said, ***Come.*** And when Peter was come down out of the ship, he walked on the water, to go to Jesus. |
| గాని గాలిని చూచి భయపడి మునిగిపోసాగి "ప్రభువా, నన్ను రక్షింపుము" అని కేకలు వేసెను. | **30** | But when he saw the wind boisterous, he was afraid; and beginning to sink, he cried, saying, Lord, save me. |
| వెంటనే యేసు చెయ్యిచాపి అతని పట్టుకొని – "అల్పవిశ్వాసీ, ఎందుకు సందేహపడితివి?" అని అతనితో అనెను. | **31** | And immediately Jesus stretched forth his hand, and caught him, and said unto him, ***O thou of little faith, wherefore didst thou doubt?*** **Matt 6:30, 8:26, 16:8, Luke 12:28 James 1:6** |
| వారు దోనె ఎక్కినప్పుడు గాలి అణగెను. | **32** | And when they were come into the ship, the **wind** ceased. Job 38:8-11, Psa 65:7, 89:9., 104:3, 107:29, Prov 30:4, Nahum 1:4, Matt 8:26 |
| అంతట దోనెలో ఉన్నవారు వచ్చి – "నీవు నిజముగా దేవుని కుమారుడవు." అని చెప్పి ఆయనకు మ్రొక్కిరి. | **33** | Then they that were in the ship came and worshipped him, saying, Of a truth thou art the **Son of God**. |
| వారద్దరికి వెళ్ళి గెన్నేసరెతు దేశమునకు వచ్చిరి. | **34** | And **when** they were gone over, they came into the land of Gennesaret. Mark 6:53 |
| అక్కడి జనులు ఆయనను గుర్తుపట్టి, చుట్టుపట్లనున్న ప్రదేశమంతటికి వర్తమానము పంపి, రోగులనందరిని ఆయన యొద్దకు తెప్పించి | **35** | And when the men of that place had knowledge of him, they sent out into all that country round about, and brought unto him all that were diseased; |
| – వీరిని నీ వస్త్రపు చెంగు మాత్రము ముట్టనిమ్మని ఆయనను వేడుకొనిరి  ముట్టిన వారందరును స్వస్థపడిరి. | **36** | And besought him that they might only touch the hem of his garment: and as many as touched were made perfectly whole. |